జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 22 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 7

## పాల్వంచ లో 107 కేజీల నిషేధిత గంజాయి స్వాధీనం.





**పాల్వంచ(రూరల్), ఆగష్టు 21,ప్రజా జ్యోతి:**పాల్వంచ మండలం పరిధిలోని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ తెలిపిన వివరాలు ప్రకారం,ఒడిస్సా రాష్ట్రం నుండి కేరళకు డీసీఎం వ్యాన్ లో తరలిస్తున్న ముగ్గురు నిందితుల నుండి 53 లక్షల విలువ చేసే 107 కేజీల నిషేధిత గంజాయిని పాల్వంచ లో స్వాధీనం చేసుకున్నారు.డీసీఎం వ్యాన్ తో పట్టు ఒక కారు,ఆరు సెల్ ఫోన్లు,ఆరు నైన్ ఎం ఎం పిస్టల్స్ ,పనేడు ఖాళీ మ్యాగజైన్స్,45 బుల్లెట్లు,35,500నగదు,స్వాధీనం చేసుకున్నారు అన్ని,విలేకరుల సమావేశంలో వెల్లడించిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు.




## మద్యం షాపుల... టెండర్లకు నోటిఫికేషన్

2 లో..

- నవంబర్ 31 తో ముగియనున్న గడువు
- జిల్లా వ్యాప్తంగా 84 వైన్ షాపులు
- భారీగా పెరిగిన దర ఖాస్తు రుసుము
- గతంలో లాగానే తీవ్ర పోటీ..

తెలంగాణ రాష్ట్రంలో మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపుకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,620 వైన్స్ షాపులకు లైసెన్సులు లాటరీ పద్ధతిలో కేటాయించనున్నారు. ప్రస్తుత లైసెన్సుల గడువు నవంబర్ 30, 2025తో ముగియనుండగా, డిసెంబర్ 1 నుంచి కొత్త లైసెన్సులు అమల్లోకి రానున్నాయి.



## 'ఉగ్ర'గోదారి..

- భద్రాచలం వద్ద 51.90 అడుగులు దాటి గోదావరి ఉధృతి
- మూడవ ప్రమాద హెచ్చరికకు చేరువలో గోదావరి
- అప్రమత్తమైన అధికార యంత్రాంగం

**భద్రాచలం, ఆగస్టు 21,ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. భద్రాచలం ఎగువున భారీ వర్షాలు కురుస్తుండగా గోదావరి వరద ప్రవాహం భారీగా పెరగడంతో భద్రాచలం వద్ద గురువారం సాయంత్రం 6 గంటలకు 51.90 అడుగులకు చేరుకోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మూడవ ప్రమాద హెచ్చరికకు చేరువలో గోదావరి ప్రవాహం ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి ఉధృతంగా పెరుగుతున్న గోదావరి గురువారం సాయంత్రం వరకు ఉధృతంగా ప్రవహిస్తోంది. 24 గంటల్లో 12.9 అడుగుల మేర గోదావరి వరద ప్రవాహం పెరిగి సాయంత్రం 4 గంటల నుంచి

మిగతా 2 లో...

## ఐదుగురు మావోయిస్టులు అరెస్ట్

- ఆయుధాలు , సామాగ్రి స్వాధీనం
- అరెస్ట్ ఐన మావోయిస్టుల పై ఆరులక్షల రివార్డ్



**చర్ల, ఆగష్టు 21 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్‌లో నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భద్రతా దళాలు భారీ విజయాన్ని సాధించాయి. భైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ బీజాపూర్ డి ఆర్ జి

మిగతా 2 లో...



## రోడ్ల దుస్థితి చూడతరమా...!

- వర్షాలకు రోడ్లు గుంతలమయం
- వర్షపు నీటికి ఎక్కడ గుంత ఉందో తెలియని పరిస్థితి
- ఇక్కట్లు పడుతున్న వాహనదారులు, ప్రయాణికులు
- వీధిన పడుతున్న కుటుంబాలు

**టేకులపల్లి,ఆగష్టు21, ప్రజాజ్యోతి:**చినుకు పడితే గ్రామాలు, పట్టణాల్లో రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. రోడ్లు బురదమయంగా మారుతుండడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వానొస్తే నడిచే పరిస్థితి లేకుండా పోయింది. జాతీయ రోడ్డుపై అప్పటికే గుంతలు పడి ఉండడంతో వర్షపు నీరు నిలవడంతో గుంతలు ఎక్కడ ఉన్నాయో తెలియక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ జాతీయ రహదారిలో రద్దీ అధిక పెరగడం వల్ల గుంతలు ఉండడంతో వర్షాలకు మరింత అధ్వానంగా మారడం జరిగింది. ఒక సారి నేషనల్ హైవేగా ప్రపోజల్ వచ్చాక దాని స్థితిగతులు అధికారులు పట్టించుకోవడమే జరుగుతుందని

మిగతా 2 లో...

## 'ఉగ్ర'గోదారి....

(మొదటి పేజీ తరువాయి... )

క్రమంగా తగ్గుతూ నిలకడగా ఉంది. ఎగువన శ్రీరాంసాగర్ గేట్లు మూసివేయడంతో పాటు పేరూరు, కాళేశ్వరం వద్ద గోదావరి వరద తగ్గుముఖం పట్టడంతో భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం క్రమంగా తగ్గే అవకాశం ఉన్నట్లు సీడబ్ల్యూసీ అధికారులు, ఇరిగేషన్ అధికారులు భావిస్తున్నారు. రెండవ ప్రమాద హెచ్చరిక జారీ కావడంతో జిల్లా యంత్రాంగం ఇప్పటికే అప్రమత్తమై లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టారు. భద్రాచలం ఆలయం వద్ద కల్యాణకట్టకు వరదనీరు వచ్చిచేరడంతో భక్తులను అటువైపుగా వెళ్లకుండా నిరోధించారు. ఇప్పటికే స్నానఘట్టాలు సైతం వరద నీటిలో ఉన్నాయి. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో భద్రాచలం నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. భద్రాచలం నుంచి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారిపై ఎటపాక వద్ద ప్రధాన రహదారిపై, తూరుబాక వద్ద, గంగోలు వద్ద ప్రధాన రహదారిపైకి వరదనీరు చుట్టుముట్టడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. భద్రాచలం నుంచి చత్తీస్గడ్ కు వెళ్లే ప్రధాన రహదారిపై నెల్లిపాక వద్ద మోకాలులోతుకు పైగా నీళ్లు నిలిచిపోవడంతో రాకపోకలను నిలిపివేశారు. దీంతో భద్రాచలం నుంచి 50 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. అధికారులు ఇప్పటికే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. గోదావరి వరద ఉధృతిని సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తహశీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. భద్రాచలం పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పాటు శ్రీరాంసాగర్ గేట్లు మూసేయడంతో భద్రాచలం వద్ద రాత్రికి వరద ప్రవాహం మరింతగా తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## ఐదుగురు మావోయిస్టులు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి... )

సంయుక్త బృందం బుధవారం బంగోలి అడవిలో ఒక ఆపరేషన్ నిర్వహించి ఐదుగురు క్రియాశీల నక్సలైట్లను అరెస్టు చేసింది. వారిలో నలుగురి పై మొత్తం రూ. 6 లక్షల రివార్డును ప్రకటించారు. వారి వద్ద నుండి టిఫిన్ బాంబులు, పేలుడు పదార్థాలు, బ్యాక్‌ప్యాక్‌లు, నేలను తవ్వడానికి ఉపయోగించే ఉపకరణాలు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. డి ఆర్ జి భైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ సంయుక్త బృందం మాడ్ ప్రాంతంలోని బంగోలి, సత్వా, బెల్నార్, మార్కపాల్ మరియు ఘోట్పాల్ ప్రాంతాలలో నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌కు వెళ్లింది. ఈ సమయంలో, బంగోలి అడవి నుండి ఐదుగురు అనుమానితులను అరెస్టు చేశారు, వీరు చాలా కాలంగా నక్సల్ సంస్థతో సంబంధం కలిగి ఉన్నారు సంస్థలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. నిందితుల నుండి టిఫిన్ బాంబు, కార్డెక్స్ వైర్, ఎలక్ట్రిక్ వైర్లు, బ్యాటరీ, క్రౌబార్, త్రవ్వకం సాధనం ఇతర పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు తర్వాత, నిందితులందరినీ థానా భైరామ్‌గఢ్‌కు తీసుకువచ్చారు. అక్కడ వారిపై చట్టపరమైన చర్యలలో భాగంగా వారిని జ్యుడీషియల్ రిమాండ్‌పై కోర్టులో హాజరుపరిచారు.

## మొగరాలగుప్ప పాఠశాలలో బోనాల సందడి





**ములకలపల్లి, ఆగస్టు 21, ప్రజా జ్యోతి:** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మండలం లోని మొగరాలగుప్ప పాఠశాలలో విద్యార్థులు బోనమెత్తి బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం స్వరూప భవాని మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా వివిధ పండుగల ప్రాచుర్యాన్ని విద్యార్థులకు విషాధికరించడం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని అన్నారు. అంతరించిపోతున్న కళలు సాంప్రదాయ పద్ధతులను బ్రతికించుకోవాలనే ఉద్దేశంతో విద్యార్థులతో విచిత్ర వేషాధారణలు బోనాల పండుగ పరమార్థాన్ని తెలియజేశామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు విచిత్ర వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధీర్ బాబూలాల్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు రమాదేవి, దేవి, సౌందర్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపుల టెండర్లకు నోటిఫికేషన్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపుకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,620 వైన్స్ షాపులకు లైసెన్సులు లాటరీ పద్ధతిలో కేటాయించనున్నారు. ప్రస్తుత లైసెన్సుల గడువు నవంబర్ 30, 2025తో ముగియనుండగా, డిసెంబర్ 1 నుంచి కొత్త లైసెన్సులు అమల్లోకి రానున్నాయి.

### ఏకంగా లక్ష రూపాయలు పెంపు..

ఈసారి దరఖాస్తు రుసుమును ప్రభుత్వం భారీగా పెంచింది. గతంలో రూ.2 లక్షలుగా ఉన్న అప్లికేషన్ ఫీజును రూ.3 లక్షలు నాన్ రీఫండబుల్ గా నిర్ణయించింది. లైసెన్స్ కాలపరిమితి మాత్రం 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు యథాతథంగా అమలవుతుంది. ఎంపికైన లైసెన్స్ దారులు 6 స్లాబులలో లైసెన్స్ ఫీజును చెల్లించే అవకాశం కల్పించారు. లైసెన్సుల కేటాయింపులో రిజర్వేషన్లకూ అవకాశం కల్పించారు. గౌడ వర్గానికి 15 శాతం, షెడ్యూల్ కులాలకు 10 శాతం, షెడ్యూల్ తెగలకు 5 శాతం వైన్ షాపులు కేటాయిం□చనున్నారు. వ్యక్తిగతంగా, భాగస్వామ్య సంస్థలుగా లేదా కంపెనీలుగా ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది.

### జిల్లాలో 84 వైన్ షాపులు

ఈ రాష్ట్రవ్యాప్త నోటిఫికేషన్ లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 84 వైన్స్ షాపులకూ కూడా కొత్త లైసెన్సులు లాటరీ పద్ధతిలో కేటాయించనున్నారు. జిల్లాలో ప్రస్తుతం అమల్లో ఉన్న షాపుల లైసెన్సులు కూడా నవంబర్ 30తో ముగియనుండగా, కొత్త లైసెన్సులు డిసెంబర్ 1 నుంచి అమలులోకి వస్తాయి. జిల్లాలో మద్యం వ్యాపారం లాభాల పంటగా భావించే పరిస్థితి కొనసాగుతూనే ఉంది. ప్రతి రెండేళ్లకోసారి లైసెన్సు కేటాయింపులో పోటీ తీవ్రమవుతోంది. ఈసారి కూడా రుసుము పెంపు ఉన్నప్పటికీ, దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరగనుందన్న అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా భద్రాచలం, కేతేపల్లి, బొగ్గుగూడెం, మణుగూరు, పాల్వంచ, అశ్వారావుపేట వంటి పట్టణాల్లో పోటీ మరింత హోరాహోరీగా ఉండే అవకాశముందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వం త్వరలోనే జిల్లాల వారీగా ఖచ్చితమైన షాపుల సంఖ్య, స్థానాల వివరాలను విడుదల చేయనుంది.

# రోడ్ల దుస్థితి చూడతరమా...!



(మొదటి పేజీ తరువాయి... )

గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. మనిషి ప్రాణాలు అధికారులకు లెక్క లేవా.? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డుపైకి వచ్చిన మనిషి సురక్షితంగా ఇంటికి చేరతాడన్న భరోసా నానాటికీ తగ్గిపోతోంది. ఏ మూల మలుపులో ఏ వాహనం వచ్చి ఢీకొడుతుందో.. ఎక్కడ ఏ గుంత నోరుతెరిచి నిలువునా మింగేస్తుందో తెలియని పరిస్థితి. రెప్పపాటులో సంభవిస్తున్న రోడ్డుప్రమాదాలు ఎన్నో కుటుంబాలను అనాథలుగా మార్చేస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలలో కుటుంబ పెద్ద మరణించిన యెడల అభం శుభం తెలియని కుటుంబ వీధిన పడుతున్న అభాగ్యులకు అండగా ఎవరుంటారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ప్రమాదాల బారిన పడకుండా రోడ్డు మరమ్మత్తులు త్వరగా చేయించి, కుటుంబాలకు పెద్దదిక్కును దూరం చేయకూడదని గ్రామస్తులు కోరుతున్నారు. అతివేగం వల్లనో.. డ్రైవర్ల నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనో ప్రమాదాలు జరుగుతున్నాయనడంలో సందేహం లేదు. కానీ వీటన్నిటికీ ప్రధాన కారణం రోడ్డు సరిగ్గా లేకపోవడం అనే గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పట్టీ పట్టనట్టు వ్యవహరించడంపై అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంతసేపు రవాణా శాఖ, పోలీసుల దృష్టంతా జనానికి జరిమానాలు వేయడంపైనే ఉండడంతో 'రహదారి భద్రత నిబంధనల స్ఫూరి' ప్రశ్నార్థకంగా మారుతుంది.

### జాతీయ రహదారి పై రాళ్లు... సురక్షిత ప్రయాణానికి అడ్డుకట్ట

జాతీయ రహదారి ఎన్ హెచ్ 930 పి రోడ్డు మధ్యలో రాళ్ల ఉండడం ప్రయాణికులకు ప్రమాదాన్ని తప్పించలేని పరిస్థితిగా మారుతోంది. ఈ వర్షనికి కొన్ని రోజులుగా అలాగే ఉండిపోయినా, సంబంధిత అధికారులెవరూ స్పందించకపోవడం స్థానికులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ముఖ్యంగా, భారీ లోడుతో వేగంగా వెళ్తున్న వాహనాల టైర్ క్రింద రాళ్లు పడితే గమనించలేక ద్విచక్ర వాహనదారులు, పాదాచారులకు రాళ్లు తగలడంతో ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉందని గ్రామస్తులు అంటున్నారు. అధికారులు స్పందించి రోడ్లను మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

## యువతకు స్ఫూర్తి!

- ఆపద వస్తే ఆదుకునే నాయకుడిగా గుర్తింపు
- అనతికాలంలోనే మండలంలో ప్రజాదరణ పొందిన నేత
- ఘనంగా కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకుడు బత్తుల అంజి జన్మదిన వేడుకలు





**ములకలపల్లి ,ఆగస్టు 21, ప్రజాజ్యోతి:** కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకుడు బత్తుల అంజి జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వాడవాడలా అంజి అభిమానులు, పార్టీ కార్యకర్తలు కేక్ కట్టింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తమ నేతపై అభిమానాన్ని చాటుకున్నారు. ములకలపల్లి రాయల్ కన్వర్షన్ హాల్ లో జరిగిన ప్రధాన కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బత్తుల అంజితో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రెండోవసారి ఎన్నికైన తాండ్ర ప్రభాకరరావును సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతకు స్ఫూర్తిగా బత్తుల అంజి నిలిచారని, చిన్న వయస్సులోనే ప్రజల మనసులు గెలుచుకున్న నాయకుడిగా బత్తుల ఎదిగారన్నారు. ప్రజా సేవ పట్ల అంకిత భావంతో పని చేస్తూ పార్టీకి అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. మండల వ్యాప్తంగా బత్తుల అంజి అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన వేడుకలకు అంజి హాజరై అభిమానులు కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో అంజి అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని అంజిపై వారికున్న అభిమానాన్ని చాటుకున్నారు.

# మంత్రిని కలిసిన సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘ నేతలు





**ఇల్లందు, ఆగస్ట్ 21, ప్రజాజ్యోతి:** సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు దారావత్ పంతుల, జనరల్ సెక్రెటరీ భూక్యా నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ మంత్రి దనసరి సీతక్క, ఎమ్మెల్యే కోరం కనకయ్య లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 10న జరిగిన కేంద్ర కమిటీ ఎన్నికల్లో ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యులను వారికి పరిచయం చేయడం జరిగింది. సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘానికి మంత్రి సీతక్కను గౌరవ అధ్యక్షురాలిగా ఉండాలని సెంట్రల్ కమిటీ సభ్యులు కోరారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సింగరేణిలో గిరిజన ఉద్యోగస్తుల సమస్యలు ఇంకా కొన్ని పెండింగ్ లో ఉన్నాయని, అధికారుల ప్రమోషన్లలో క్లస్టర్, ఇంటర్ క్లస్టర్ ప్రమోషన్లలో తీవ్రంగా అన్యాయం జరుగుతుందన్నారు. రోస్టర్ రిజిస్టర్ వెరిఫికేషన్ లో కూడా ప్రమోషన్ పాలసీకి సంబంధించిన విషయాలు కొన్ని పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. నూతన కమిటీ సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారన్నారు. సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఉండేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారని, గిరిజన ఉద్యోగస్తుల సమస్యలు ఇంకా ఏమైనా ఉంటే డాక్యుమెంటరీ రూపంలో తమ దృష్టికి తీసుకొస్తే అన్ని సమస్యలను పరిష్కరించడానికి ఒక మీటింగ్ ఏర్పాటు చేయిస్తామని పేర్కొన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గిరిజనులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లైజాన్ ఆఫీసర్ వీసం కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ దశరథ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యం తిరుమల్ రావు, జియం సివిల్ వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్లు గుగులోత్ దశరథ్, మోకాళ్ళ తిరుమలరావు, ఆంగోత్ భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

## పాత మార్కెట్‌లో అగ్నిప్రమాదం: నష్టపోయిన వ్యాపారులను ఆదుకోవాలి సీఐటీయూ డిమాండ్



**భద్రాచలం ,ఆగష్టు 21,ప్రజాజ్యోతి :** భద్రాచలం లోని నెహ్రూ మార్కెట్‌లోని పండ్ల వ్యాపార దుకాణాల్లో గురువారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదం వల్ల నష్టపోయిన వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. తెల్లవారుజామున 5 గంటల సమయంలో, బ్లీచింగ్ పౌడర్ నిల్వ చేసిన ఒక దుకాణంలో ఒక్కసారిగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.ఈ ప్రమాదంలో మూడు దుకాణాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పేలుడు ధాటికి షట్టర్ కూడా ఊడి దూరంగా పడిపోయింది. ఈ ఘటనలో పక్కన ఉన్న రెండు పండ్ల దుకాణాల్లోని ఐదు నాలుగు చక్రాల బండ్లు పూర్తిగా కాలిపోయాయి. సుమారు లక్ష రూపాయల విలువైన పండ్లు మంటల్లో కాలి బూడిదయ్యాయని అంచనా. తెల్లవారుజామున కావడంతో ప్రాణనష్టం జరగలేదు కానీ, పగటిపూట అయితే భారీ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించేదని స్థానికులు తెలిపారు.ఈ ఘటనకు బాధ్యులెవరో గుర్తించి, నష్టపోయిన వారికి ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించాలని సీఐటీయూ నాయకులు ఎం.బి. నర్సారెడ్డి, బండారు శరత్ బాబు డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.అలాగే, పట్టణం నడిబొడ్డున ప్రమాదకరమైన బ్లీచింగ్ పౌడర్ వంటి పదార్థాలను నిల్వ ఉంచేందుకు అనుమతులు ఇవ్వకుండా చూడాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సీఐటీయూ నాయకులు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పండ్ల వర్తక సంఘం నాయకులు వి. రాము, బాలాజీ, వాసు, శ్రీను, రాము, జానీ, బాలకృష్ణతో పాటు పలువురు పండ్ల వర్తక సంఘం, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

## రాజుపేట గ్రామ పటేల్ కాకా శాంతమ్మకు సీపీఎం నివాళి



**భద్రాచలం ,ఆగష్టు 21,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణం శివారులో ఉన్న రాజుపేట గ్రామానికి చెందిన గ్రామ పటేల్ కాకా శాంతమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మరణించారు. ఆమె మృతదేహానికి సీపీఎం భద్రాచలం పట్టణ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.ప్రస్తుతం రాజుపేట కాలనీగా అభివృద్ధి చెందిన ఈ ప్రాంతం, 40 సంవత్సరాల క్రితం ఆదివాసి గ్రామంగా ఉండేదదని . అప్పట్లో గ్రామ పెద్దగా ఉన్న కాకా శాంతమ్మ నిజాయితీగా, ఎవరి సమస్య వచ్చినా స్పందించేవారని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. ఆమె జీవితాంతం సీపీఎం పార్టీ అభిమానిగా ఉన్నారని, ఆమె కుమార్తె కాకా రమణ ప్రస్తుతం సీపీఎం రాజుపేట శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నారని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి తెలిపారు.కాకా శాంతమ్మకు నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, పార్టీ సీనియర్ నాయకులు ఎం.వి. ప్రసాద్ రావు, ఎం. భాస్కర్, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి. సీతాలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు ,పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కుంజ శ్రీనివాస్, డి. కనకశ్రీ, పార్టీ సభ్యులు మంగమ్మ, బేబీ, రాధా తదితరులు ఉన్నారు.

## రేపటి నుండి పనుల జాతర గ్రామసభలు

- ఎంపీఓ వెంకటేశ్వరరావు



**పినపాక, ఆగష్టు 21(ప్రజాజ్యోతి):** రేపటినుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పనుల జాతర గ్రామసభలు పినపాక మండలంలో 23 గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్నట్లుగా పినపాక ఎం పీ ఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. గురువారం ఆయన పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మాట్లాడారు. ఎంపీడీవో సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సెక్రెటరీలకు ఈ గ్రామసభలపై అవగాహన ఏర్పాటు చేశామని తెలియజేశారు. గ్రామపంచాయతీలలో జరిగిన అభివృద్ధి పనులు, ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై అభివృద్ధి పనులపై గ్రామ సభలో సెక్రటరీలు వివరిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. రేపు సీతారాంపురంలో నిర్వహించే గ్రామ సభ కు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరవుతారని కూడా తెలిపారు. సీతారాంపురం గ్రామం లో నూతన అంగనవాడి భవనానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ గ్రామ సభలకు గ్రామ ప్రజలు హాజరుకావాలని కోరారు.

## స్కూల్ గేమ్స్ నిర్వహణ పై సమావేశం ఏర్పాటు

► ఎంఈఓ జుంకీలాల్ అధ్యక్షతన



**జూలూరుపాడు, ఆగష్టు 21(ప్రజా జ్యోతి ):** జూలూరుపాడు మండల పరిధిలోని హై స్కూల్ హెడ్మాస్టర్లు స్థానిక ఎంఈఓ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా గేమ్స్ ఎక్కడ నిర్వహించాలి అనే విషయంపై చర్చించారు చర్చలు అనంతరం ఈనెల 25వ తారీఖున జూలూరుపాడు ఉన్నత పాఠశాల యందు గేమ్స్ నిర్వహించేందుకు తేదీ ఖరారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గేమ్స్ లోని పాల్గొనే పిల్లలందరినీ ప్రకారం లోని ఉన్నత పాఠశాలకు చేర్చాల్సిన బాధ్యత ఆయా స్కూల్ హెడ్మాస్టర్లకు పీటీలకు అప్పగించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతి యుత వాతావరణం లో క్రీడలను నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు పి సంజీవరావుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మి నరసయ్య కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మజ మేడం మరియు వ్యాయామ దర్శకులు సిహెచ్ యుగంధర్ డి సురేఖ బి అరుణ ఆర్ కనకమ్మ పి నాగమణి వై త్రివేణి గుగులోత్ నాగేశ్వరరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మార్కెటింగ్ శాఖ అడిషనల్ సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యే



**ఇల్లందు, ఆగస్ట్ 21, ప్రజాజ్యోతి:** మార్కెటింగ్ శాఖ అడిషనల్ సెక్రెటరి జి. లక్ష్మీని హైదరాబాద్ బిఆర్కే భవన్ లో గురువారం ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. టేకులపల్లి కొనుగోలు కేంద్రంలో వసతులు కల్పన, నూతన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, కొండాయిగూడెం సొసైటి చైర్మెన్ ధనియాకుల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే పర్యటన



**చంద్రుగొండ ఆగస్టు 21 (ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ శుక్రవారం చంద్రుగొండ మండలంలో పర్యటించనున్నారు. సీతాయి గూడెం, వెంకటాయ తండా , మంగయ్య బంజర, గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## వేలాడుతున్న ప్రమాదం

**భద్రాచలం ,ఆగస్ట్ 21,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణ ప్రజలారా జాగ్రత్త... వినాయక చవితి పండుగ సమీపిస్తున్న సందర్భంలో మండపాలు వేసేటప్పుడు.. విగ్రహాలు తెచ్చేటప్పుడు కాస్త అప్రమత్తంగా ఉండండి. ఎందుకంటే.. మీ నెత్తిమీద యమపాశం వేలాడుతోంది. ఆదమరిచారా..? ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉంది. ఇటీవల హైదరాబాద్ లతో పాటు పలుచోట్ల విగ్రహాలు, మండపాలకు వైర్లు తాకిన ఘటనల్లో పలువురు మృతి చెందిన విషయం తెలిసిందే. భద్రాచలం పట్టణంలోని పలు కాలనీలలో వినాయక మండపాలు వైర్ల కిందనే ఏర్పాటు చేస్తుండగా.. మరికొన్ని చోట్ల ట్రాన్స్ ఫార్మర్లకు సమీపంలో పందిర్లు సిద్ధం చేస్తున్నారు. వైర్లు అతితక్కువ ఎత్తులో ఉండడంతో విగ్రహాలు తెచ్చే సమయంలో, ఊరేగింపు సమయంలో ఇబ్బందులు ఏర్పడే అవకాశముంది. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగా, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయాలని, వేలాడుతున్న వైర్లకు మరమ్మతు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.





## వయోవృద్ధులకు అండగా చట్టాలు



**ఇల్లందు, ఆగస్ట్ 21, ప్రజాజ్యోతి:** వయోవృద్ధులకు అండగా చట్టాలు ఉన్నాయని ఇల్లందు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. గురువారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గోవింద్ సెంటర్ నందు గల పెన్షనర్స్ భవన్ లో ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వయోవృద్ధులైన తల్లిదండ్రులను వారి కొడుకులు, కూతుర్లు, సంరక్షణ అందించకపోవడం వలన వయో వృద్ధులైన తల్లిదండ్రులు నిరాధారణకు గురవుతున్నారన్నారు. ఆస్తులు పంచుకుంటున్నారే గాని వారికి ప్రేమను, సంరక్షణను అందించలేకపోతున్నారని, నిరాధారణకు గురైన వయోవృద్ధులు చట్టాలు రూపొందించబడ్డాయని, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ అర్జీ పెట్టుకుంటే ఎంక్వైరీ నిర్వహించి అట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థను గాని మండల న్యాయ సేవ అధికార సంస్థను గాని ఆశ్రయించినట్లయితే ఎలాంటి రుసుం లేకుండా న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. సెక్షన్ 144 భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్ ద్వారా మనోవర్తి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంపెల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు దాసరి స్వామి దాసు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం వన సమారాధన

- మామిడి తోటలో కుటుంబ సభ్యులతో సహ పంక్తి భోజనాలు





**జూలూరుపాడు, ఆగష్టు 21(ప్రజా జ్యోతి):** జూలూరుపాడు మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో పద్మశాలి కుటుంబ సభ్యులందరూ ర్యాలీగా బయలుదేరి పటాకులు కాల్చుతూ డీజే సౌండ్ సిస్టమ్ తో ఇంటిల్లిపాది బయలుదేరి కాకర్ల గ్రామంలో శ్రీసంతాన వేణుగోపాలస్వామి దేవాలయం సమీపంలోని పాలగుట్ట వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా అంతా ఒకేచోట చేరీ యోగక్షేమాలను తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు... ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మ నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ..పద్మశాలీ కులబంధువులంతా ఐకమత్యంతో ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కులస్తులంతా ఐకమత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేందుకు కుల బాంధవులు ఐక్యంగా ఉండి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సోబ్బని సూర్యం, గ్రామ అధ్యక్షులు సోబ్బని శ్రీను, పడమటి నర్సాపురం గ్రామ అధ్యక్షులు పెంటి శ్రీను, మహిళా సంఘం నాయకురాలు తుమ్మ విజయలక్ష్మి ,పద్మశాలి సంఘం నాయకులు కొండె వెంకటేశ్వర్లు, కొక్కుల సూరయ్య, కొక్కుల సంతోష్, కొండె రమేష్, సోబ్బని లాలయ్య, పోలూరి అప్పయ్య, పోలూరి మురళి, కొండె శ్రీనివాస్, దాసరి నాగయ్య, పోలూరి వెంకటప్పయ్య, కొండే సాయి, రాయల రమేష్ తో పాటు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# ప్రమాద భరితంగా మారిన రోడ్డును మరమ్మత్తు చేపట్టాలి

- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్



**టేకులపల్లి,ఆగష్టు 21,. ప్రజాజ్యోతి:** నిత్యం రద్దీగా ఉండే టేకులపల్లి నేషనల్ హైవే రోడ్డుకు మరమ్మతులు చేపట్టక పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐ ఎఫ్ టి యు ఏరియా కార్యదర్శి డి.ప్రసాద్ ఆరోపించారు.సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో టేకులపల్లి బోడు సెంటర్లో నేషనల్ హైవే పై ప్రమాద భరితంగా ఉన్న రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని నిరసన కార్యక్రమాన్ని గురు వారం నిర్వహించారు .వారు మాట్లాడుతూ నేషనల్ హైవేగా చెప్పబడుతున్న ఈ రహదారి అధ్వానంగా తయారైందని నిత్యం ప్రభుత్వ అధికారులు రాకపోకలు కొనసాగిస్తున్న ఈ ప్రమాద భరితమైన రహదారి మరమత్తు చేపట్టడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనులకు సంవత్సరానికి కోట్లాది రూపాయలు ప్రకటిస్తున్నట్లు చెబుతున్నప్పటికీ రోడ్డు మరమ్మతులు చేపట్టడంలో నేషనల్ హైవే అధికారులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని అన్నారు ఎంతోమంది ప్రయాణికులు ప్రమాదాలకు గురయ్యారని వారు అన్నారు .మీడియా సంస్థలు పలుమార్లు కథనాలు రాసిన అధికారుల్లో స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టినట్లయితే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో టేకులపల్లి సెంటర్లో రోడ్డు దిగ్బంధనం చేస్తామని సంబంధిత అధికారులు వచ్చే వరకు తమ ఆందోళనలు కొనసాగిస్తామని దీనికి ప్రయాణికులు ప్రజలు సంబంధిత అధికారులు సహకరించాలని కోరారు. వారం రోజుల్లో పనులు మొదలెట్టకపోతే రాకపోకలు నిలిపివేసి ఆందోళన చేపడతామని వారు సంబంధిత అధికారులను హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐఎఫ్ టి యు ఏరియా కార్యదర్శి డి. ప్రసాద్, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు గుగులోత్ రామ్ చంద్ .ఎట్టి నరసింహారావు. భానోతు వెంకట రామ్, బోడ మంగి లాల్, ఐఎఫ్టియు నాయకులు బోడా మంచ, గుగులోతు సాగర్, పి వై ఎల్ నాయకులు తోట కూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్



**భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 21,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని గురువారం తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని ధ్వజస్తంభం వద్ద, గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు వేదాశీర్వచనం అందించి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉప ఆలయాలైన లక్ష్మీతాయారు, అభయాంజనేయస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 21,ప్రజాజ్యోతి :** భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యబలిహరణం, నిత్యహోమాలు, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 25న ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాలకు వేలం

**భద్రాచలం, ఆగస్టు 21,ప్రజాజ్యోతి:** భద్రాచలం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో సోమవారం వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ రహిమున్నీసాబేగం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు వాహనాలకు వేలం పాట జరుగుతుందని, ఆసక్తి కలిగిన వారు కార్యాలయానికి సకాలంలో రావాలని కోరారు.

## కేటీఆర్ భద్రాద్రి పర్యటనను జయప్రదం చేయండి

- భద్రాచలంలో ఏ ఎన్నిక వచ్చినా గులాబీ జెండా ఎగరాల్సిందే
- బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

**భద్రాచలం, ఆగస్టు 21,ప్రజాజ్యోతి :** సెప్టెంబర్ మొదటి వారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భద్రాచలం పర్యటనను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని హరిత టూరిజం హోటల్ లో మండల బీఆర్ఎస్ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ భద్రాచలంలో ఏ ఎన్నిక జరిగినా గులాబీ జెండా ఎగరాల్సిందేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. తెలంగాణలో ప్రతి పల్లెలో ప్రజలు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, ప్రజల ఆశీర్వాదంతో తిరిగి గులాబీ జెండా రాష్ట్రంలో అధికారం చేబడుతుందని ఆకాంక్షించారు. కేటీఆర్ భద్రాచలం పర్యటన సందర్భంగా భద్రాచలం గులాబీమయం కావాలన్నారు. సమిష్టి నిర్ణయాలతో ఐక్యంగా పార్టీని ముందుకు తీసుకువెళ్లి భద్రాచలం మండలంలో అన్నివార్డుల్లో కమిటీలు వేయాలన్నారు. బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ మానే రామకృష్ణ, సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, తాండ్ర వెంకట రామారావు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచందర్రావు, మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోద్ కుమార్ , కొల్లం జయప్రేమ్ కుమార్ , కోలా రాజు, మండల అనుబంధ రంగాల అధ్యక్ష్య, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, విద్యార్థి, యువజన, ఆటోయూనియన్ రంగాల నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ లో చేరికలు...

పార్టీ విస్తృతస్థాయి సమావేశం అనంతరం భద్రాచలం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కార్యదర్శి పొలిశెట్టి శ్రీనివాసరావు, ఆటో యూనియన్ నాయకులు రాము, అప్పారావు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషిచేయాలని కోరారు.







# ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం- హాజరైన ఎమ్మెల్యే జారె

- **క్రమశిక్షణ గెలుపోటములను సమానంగా స్వీకరించే తత్వం క్రీడలలో దాగి ఉంది- ఎమ్మెల్యే జారె**



**దమ్మపేట,ఆగష్టు 21,(ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండలం పెద్దగొల్లగూడెం క్రీడా మైదానంలో దమ్మపేట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21,22,23,24 న ఉమ్మడి ఖమ్మం ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయి ఫోటోగ్రాఫర్ల క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే సహనాన్ని పెంపొందిస్తాయన్నారు. ఫోటోగ్రాఫర్లతో పాటు ప్రతి ఒక్కరు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యంగా ఉండటానికి క్రీడలు చాలా అవసరం అన్నారు. అలాగే ఫోటోగ్రాఫర్లు ఒక వృత్తి పరంగానే కాక సమాజానికి అందించే సేవలు ఎంతో విలువైనవని వారి ఐక్యతతో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. దమ్మపేట మండల ఫోటోగ్రఫీ క్రికెట్ టీం కి సత్తుపల్లి కి చెందిన సాయి ఎలక్ట్రానిక్స్ ప్రొప్రైటర్ కిషోర్ 12000 రూపాయలు విలువచేసే డ్రస్సులు స్పాన్సర్ చేసి వారికి అందించడం జరిగింది. తదనంతరం ఎమ్మెల్యే జారే బ్యాటింగ్ చేసి క్రికెట్ టీం సభ్యులను ఉత్సాహపరచడం జరిగింది. అలాగే దమ్మపేట మండలం ఎస్ఐ సాయి కిశోర్ రెడ్డి బ్యాటింగ్ చేసి కుర్రాళ్లను ఉత్సాహపరిచారు. ఇట్టి కార్యక్రమములో మల్కారం గ్రామానికి చెందిన శ్రీరాములు ప్రసాద్, అంకత ఉమామహేశ్వరరావు,నల్లపు నాగేంద్ర, జలగం శ్రీను, సిద్దిరి రాముడు, రావుల అప్పారావు,యాట్ల మంగరావు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేముల నరసింహారావు ,ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ మండల అసోసియేషన్ అధ్యక్షులు నల్లపు ప్రభాకర్. ప్రధాన కార్యదర్శి పి.నాగేంద్రబాబు, ట్రెజరర్ ఎం సతీష్, ఉపాధ్యక్షుడు జి సురేష్ ,క్రికెట్ టీం కెప్టెన్ పి. కుమార్ స్వామి మండల ఫోటోగ్రాఫర్లు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...





# విద్యార్థులకు అసౌకర్యం కలిగితే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు ఎమ్మెల్యే జారె

- **పెద్దగొల్లగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల సందర్శన**





**దమ్మపేట,ఆగష్టు 21, (ప్రజాజ్యోతి ):** అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలం, పెద్దగొల్లగూడెం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటి విద్యార్థులకు అందిస్తున్న విద్యావిధానం గురించి తెలుసుకున్నారు. తరగతి గదులను వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తూ వారికి అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. భోజనంలో కొత్త మెను విధానం కచ్చితంగా పాటించాలని నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదని ఆదేశించారు. విద్యార్థులకు అసౌకర్యం కలిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఎరువుల షాపులు తనిఖీలు చేసిన ఏడిఏ

- **యూరియాని ఎక్కువ రేటుకు విక్రయిస్తే కఠిన చర్యలు .**



**టేకులపల్లి, ఆగష్టు 21,ప్రజాజ్యోతి:** మండలంలోని కోయగూడెం, టేకులపల్లి లోని ఎరువుల షాపులను ఇల్లందు ఏడిఏ జి. లాల్ చంద్, మండల ఏవో ఎన్ .అన్నపూర్ణ లు ఆకస్మికంగా తనీఖీ చేశారు.ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించి యూరియా బ్లాక్ చేసి ఎక్కువ రేటుకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రైవేట్ డీలర్ల కు యూరియా వస్తే ఆ స్టాక్ ను వ్యవసాయ అధికారులు కూపన్లు జారీ చేసి విక్రయించడం జరుగుతుంది అని వారు తెలిపారు. డీలర్ల అందరికీ యూరియా స్టాక్ రాగానే సంబంధిత వ్యవసాయ అధికారి తెలియజేయాలి. డీలర్లు నానో యూరియా డి.ఏ.పి పైన రైతులకు అవగాహన కల్పించాలని తెలియ చేయడం జరిగినది.

# అపరి పరిశుభ్రంగా గ్రామాలు పట్టించుకోని అధికారులు. మాస్ లైఫ్.



**గుండాల ప్రజా జ్యోతి 20.** మండలంలోని వివిధ గ్రామాలలో అంబరీ పరిష్కలంగా గ్రామాలు రాయాలి వాటిని అధికారులు పట్టించుకోని ప్రజలు కాపాడాలని కోరుతూ మాస్ లైట్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మాస్ లైట్ నాయకులు శంకర్ విజయ్ శాంతయ్య మాట్లాడుతూ గ్రామాలలో పరిశుద్ధ లోపంతో దోమలు పెరుగుతున్నాయని అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రజాపద్రీదులు పట్టించుకోవడంలేదని వెంటనే చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలన్నారు గ్రామాలలో బ్లీచింగ్ చర్యలు చేపట్టాలని దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు ఈ కార్యక్రమంలో ఓకే బాబు సింగన్న జగన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరాటే స్టేట్ మాస్టర్ అవార్డు అందుకున్న -కత్తి స్వర్ణ మాధురి.

- **కరాటే చీఫ్ కోచ్ కత్తి స్వర్ణ మాధురినీ అభినందించిన-హీరో సుమన్.**



**పాల్వంచ(రూరల్), ఆగష్టు 2 1 , ప్రజాజ్యోతి:** హైద రాబాద్ నగరంలోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగినటువంటి ఇంటర్నేషనల్ ఇండో నేపాల్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో, పాల్వంచ పట్టణానికి చెందిన విద్యార్థులు పలు గోల్డ్ మెడల్స్ సాధించిన సందర్భంగా కరాటే చీఫ్ కోచ్ కత్తి స్వర్ణమాధురికి కరాటే స్టేట్ మాస్టర్ అవార్డు రావడంపై హీరో సుమన్ శాలువాతో సత్కరించి అవార్డును అందించి అభినందించినారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు గోల్డ్ మెడల్ రావడంపై హీరో సుమన్ చేతుల మీదగా నేను అవార్డు అందుకోవటం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.భద్రాద్రి జిల్లా వాసి కరాటే చిప్ కోచ్ కత్తి స్వర్ణ మాధురి కి కరాటే స్టేట్ మాస్టర్ అవార్డు రావడంపై పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.

# మిర్చి నారు పై గుర్తుతెలియని వ్యక్తి కలుపు మందు పిచికారి





**టేకులపల్లి, ఆగష్టు21, ప్రజాజ్యోతి:** మండలంలోని దాసుతండ గ్రామపంచాయతీ చెందిన భానోత్ శంకర్ మిర్చి నారుపై గురువారం గుర్తు తెలియని వ్యక్తి కలుపు మందు పిచికారి చేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం బానోత్ శంకర్ మిర్చి నారు చాలా అద్భుతంగా నాటిన గింజలు మొత్తం మొలకెత్తడంతో, పడని వ్యక్తి ఈర్ష, కుళ్ళు, కుతంత్రాలతో ఆ మిర్చి నారు పై కలుపు మందు కొట్టడం వలన మిర్చి నారు మొత్తం మాడిపోవడం జరిగింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆ రైతుకు ప్రస్తుతం కన్నీళ్లే మిగిలాయి అని స్థానికులు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు అతని ఆదుకోవాలని వారు కోరారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి వ్యక్తిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరారు.

# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధన కోసం ఈనెల 23న చలో హైదరాబాద్

- **టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ.రాంబాబు**




**ఆళ్ళపల్లి. ఆగస్టు 21 ప్రజా జ్యోతి** ఆళ్లపల్లి మండల కేంద్రంలో గురువారం టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ. రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ( యూ ఎస్ పి సి ) ఆధ్వర్యంలో మూడంచల పోరాట కార్యక్రమాలలో చివరిదైనా మహాధర్నా కార్యక్రమాన్ని. ఈనెల 23న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులకు విద్యారంగానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. పైగా కొత్త సమస్యలు ప్రారంభమవుతున్నాయి. విద్యారంగంలోని పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అనేకసార్లు చర్చలు జరిపిన ఫలితం లేనందున అనివార్య పరిస్థితులలో ఉపాధ్యాయులు ఆందోళన బాట పట్టవలసిన సమయం ఆసన్నమైందన్నారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోత్ భోజ్య, ఈసం ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి



**ఇల్లందు, ఆగస్ట్ 21, ప్రజాజ్యోతి:** సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం (టిజీసీపిఎస్ఈయు) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సిపిఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవసభకు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి కోరారు. గురువారం ఆత్మగౌరవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ టిజీసీపిఎస్ఈయు చేపట్టిన 33 జిల్లాల్లో సిపిఎస్ ఉద్యోగులతో ముఖాముఖి కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ భద్రాద్రి, ఖమ్మం జిల్లాల్లో పర్యటించి, ఆత్మగౌరవ సభకు అధిక సంఖ్య లో ఉద్యోగ, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం కొత్తగూడెం కలెక్టరేట్, ఆర్డిఓ కార్యాలయం, భద్రాచలం ఐటిడిఏ ఆఫీస్, ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇల్లందు తహసీల్దార్, ఇల్లందు యంపిడిఓ, ఇల్లందు మున్సిపాలిటీ కార్యాలయాల్లో సిపిఎస్ ఉద్యోగులతో ముఖాముఖికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డిఓ డి మధు, పాల్వంచ ఎస్డిసీ కాశయ్య, టిజిటిఏ జిల్లా అధ్యక్షుడు, ఇల్లందు తహసీల్దార్ కోట రవికుమార్, టిజిటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, టిజిటిఏ రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ తూమాటి శ్రీనివాస్, టిజిటిఏ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గన్యనాయక్, టిజిటిఏ జిల్లా మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణి, టిజిటిఏ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజారావ్, టిజిటిఏ జిల్లా నాయకులు పానేం కృష్ణ, గంటా ప్రతాప్, టిజిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు బద్రు నాయక్, టిజిఆర్ఎస్ఏ జిల్లా జనరల్ సెక్రటరీ రాజులు, ఇల్లందు యంపిడిఓ ధన్ సింగ్, ఇల్లందు మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, సీపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దర్శన్ గౌడ్, సీపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్, నాయబ్ తహసీల్దార్, టిజిఆర్ఎస్ఏ జిల్లా నాయకులు రాజేశ్వర్, మోహనరావు, లక్ష్మణ్, కాక శ్రీను, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వనవాసికి నిత్యవసరాల వితరణ




**చర్ల, ఆగస్ట్ 21 ( ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం మొగళ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి యాలం నవిత – తిరుపతి ల కుమార్తె దర్శిక ద్విజ జన్మదినం సందర్భంగా వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం కు 25 కేజీల బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులను అందచేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సూర్యనారాయణ మాట్లాడారు. దేశ వ్యాపితంగా ఉన్న గిరిజనులలో చైతన్యం నింపేందుకు వనవాసీ సేవలను అందచేస్తున్నట్లు వివరించారు. గిరిజన విద్యార్థులకు విద్యనందించేందుకు దేశ వ్యాపితంగా 26 రాష్ట్రాలలో వనవాసీ విద్యార్థి నిలయాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఛత్తీస్ ఘడ్ లోని జస్ పూర్ లో ఏడుగురు విద్యార్థులతో ప్రారంభమైన సంస్థ నేడు దేశ వ్యాపితంగా 256 విద్యార్థి నిలయాలను ఏర్పాటు చేసి వేలాదిమంది విద్యార్థులకు విద్యనందిస్తోందని వెల్లడించారు. ఇందుకు గిరిజన అభ్యన్నతి కొరకు ఏడు లక్షల మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా తమ సేవలను అందచేస్తున్నారని వివరించారు. పంచాయతీ కార్యదర్శి యాలం నవిత మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి కొరకు సంస్థ చేస్తున్న సేవలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని వెల్లడించారు. విద్యతో పాటు జాతీయ భావం, దేశభక్తి పెంపొందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇక్కడి విద్యార్థుల నడవడిక, క్రమ శిక్షణ తమను ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగపరుచుకొని చదువుపై శ్రద్ధ వహించడం ద్వారా ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి నిలయం పేద గిరిజన విద్యార్థులకు అందిస్తున్న సేవలను గుర్తించి దాతలు సహకారం అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థుల చదువులకు సహకరించేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. విద్యార్థి నిలయంకు బియ్యం, కూరగాయలు అందచేసిన దాతలకు నిలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, తిరుపతి పాల్గొన్నారు.

# గో'దారి' బంద్...



- ప్రధాన రహదారులపైకి వరదనీరు
- పారిశ్రామికవాడలో వరద భయం...
- ప్రమాదహెచ్చరికను దాటి ప్రవహిస్తున్న గోదావరి
- నీటమునిగిన పంట పొలాలు
- అప్రమత్తమైన అధికారులు

**బూర్గంపహాడ్, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** బూర్గంపహాడ్ మండలంలో బూర్గంపహాడ్తో పాటు పారిశ్రామిక వాడ సారపాకను వరద భయపడుతుంది. గత ఏడాది జూలై నెలలో 70 అడుగులు దాటి గోదావరి ప్రవాహం ఉండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని సారపాకలోని పలు కాలనీలతో పాటు బూర్గంపహాడ్ మండలంలోని కోయగూడెం, తాళ్లగొమ్మూరు, ఇరవెండి, మోతే, బూర్గంపహాడ్, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, సోంపల్లి గ్రామాల ప్రజలతో పాటు అశ్వాపురం మండలంలోని నెల్లిపాక, చింతిర్యాలకాలనీ తదితర గ్రామాల ప్రజలు భయానికి గురవుతున్నారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం సాయంత్రం 3 గంటలకు రెండవ ప్రమాదహెచ్చరికను దాటి 51.8 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. మరింత ప్రవాహం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

### 50 అడుగులు దాటడంతో రహదారులపైకి వరద నీరు...

భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం పెరుగుతుంటే చుట్టూ ఉన్న గ్రామాల్లో, పలు కాలనీల్లో వరద చేరే అవకాశం ఉంది. బూర్గంపహాడ్ మండలంలో 50 అడుగులకు ప్రవాహం వేరడంతో పరివాహక ప్రాంతమైన బూర్గంపహాడ్ మండలంలో సోంపల్లి వద్ద, ఇరవెండి–అశ్వాపురం, సారపాక– నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, బూర్గంపహాడ్ నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామాల మధ్య ప్రధాన రహదారులపైకి వరద నీరు వచ్చి వేరడంతో రహదారుల రాకపోకలు నిలిచిపోయాయి. మోతేపట్టీనగర్ లో సమ్మక్క, సారలమ్మ గద్దెలు సైతం వరదనీటిలో మునిగిపోయాయి. వరద ప్రవాహంతో పారిశ్రామిక వాడలోని పలు కాలనీల్లోకి వరద నీరు మెల్లగా వచ్చివేరుతోంది. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు వరద కారణంగా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

### నీటమునిగిన పంట పొలాలు....

భద్రాచలం వద్ద గోదావరి వరద పెరగడంతో బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గంగరాజు యాదవ్కు చెందిన ఏడు ఎకరాల పత్తి వరదనీటిలో మునిగింది. అంతేకాకుండా లోతట్టు ప్రాంతాల్లో సుమారు 200 నుంచి 300 ఎకరాల్లో పంట పొలాలు నీట మునిగాయని బాధితులు చెబుతున్నారు.

### అప్రమత్తమైన అధికారులు....

గోదావరి వరదలతో మండల అధికార యంత్రాంగం ఆప్రమత్తమైంది. గత రెండు రోజులుగా గోదావరి దోబూచులాడుతుండటంతో పాటు ఎగువన కురుస్తున్న వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో మండలంలో తహశీల్దార్ కేఆర్కే –ప్రసాద్, ఎస్సై మేడా ప్రసాద్, ఎంపీడీవో అమలారెడ్డిలతో పాటు నీటిపారుదలశాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు మండలంలోని ముంపు ప్రభావిత గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. బూర్గంపహాడ్లో కస్తూర్బా గాంధీ పాఠశాల, నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో జిల్లా పరిషత్ హైస్కూల్, సారపాకలోని బీపీఎల్ స్కూల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడగా బూర్గంపహాడ్ కొల్లు ఏరియాలోని రెండు కుటుంబాలు పునరావాస కేంద్రాలకు తరలివచ్చారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని వివరిస్తూ ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే వరద గ్రామాలను చుట్టుముట్టేందుకు సిద్ధంగా ఉండటంతో పాటు గోదావరి మరింత పెరిగే పరిస్థితి ఉండటంతో ముంపు వాసులకు పలు సూచనలు చేస్తున్నారు. వరద విధుల్లో అధికారులతో పాటు ఎంపీతో బాలయ్య, ఆర్వలు నర్సింహారావు, వీర్రాజు, కార్యదర్శులు కంద మహేష్, తలగాని మురళి, సావిత్రి, శ్రీకాంత్, మండల పరిషత్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం ప్రెస్ క్లబ్ కమిటీ ఏర్పాటు



**కొత్తగూడెం, ఆగస్టు 21, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం ప్రెస్ క్లబ్ నిర్వహణ కమిటీ ఏర్పాటు అయింది. జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ భవనంలో జరిగిన సమావేశానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ అవసరంపై జరిగిన చర్చల అనంతరం, ఏకాభిప్రాయం కుదిరి ఏడుగురు సభ్యులతో కమిటీని ప్రకటించారు. ఇందులో సీనియర్ జర్నలిస్ట్ లోగాని శ్రీనివాస్ గౌరవ సలహాదారుగా, ఇమ్మంది ఉదయ్‌కుమార్, పోతు రాజేందర్, బి.శంకర్, దాసరి వెంకటేశ్వరరావు (డివి), మంద రాజేష్‌కుమార్, ఎర్ర నాగేశ్వర్ (ఈశ్వర్)లను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ భవిష్యత్తు కార్యక్రమాలు, సభ్యత్వ నమోదు, రిపోర్టర్ల సంక్షేమం, ప్రెస్ మీట్లు నిర్వహణపై సమగ్రంగా కార్యాచరణ రూపొందిస్తామని కమిటీ ప్రకటించింది. జిల్లా కోర్టు సమీపంలోని ప్రెస్ క్లబ్‌ను తక్షణమే పునరుద్ధరించి, జర్నలిస్టుల సమావేశాలకు వేదికగా మార్చే చర్యలు తీసుకుంటామని సభ్యులు తెలిపారు. సమావేశంలో స్టాఫ్ రిపోర్టర్లు సతీష్, కృష్ణ గోవింద్, కాగితపు వెంకటేశ్వర్లు, అప్పడి లక్ష్మణ్, హెచ్.సత్యనారాయణ, మాలోత్ అశోక్, అరుణ్‌కుమార్, నరసింహారావు, అలాగే ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రెడ్డిమల్ల నవీన్, తలారి రవికుమార్, శివకుమార్, సీనియర్ జర్నలిస్టులు మోటమర్రి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జానికిరామ్ భౌతికాయానికి నివాళులు అర్పించిన నాయకులు కోరం, పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని

**టేకులపల్లి, ఆగష్టు21, ప్రజాజ్యోతి:** మండలంలోని కొత్త తండా(పి) పంచాయతీ మాలపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి జానకిరామ్ రాంపురం పోస్ట్ మాస్టర్ గా పనిచేస్తున్నారు. ప్రతి రోజు లాగే విధులు నిర్వహించుకొని ఇంటికి తిరిగి వెళ్లే సమయంలో ప్రమాదవషాత్తు బైక్ అదుపుతప్పి కింద పడడంతో తలకు బలమైన గాయం తగలడంతో మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తీసుకెళ్ళే మార్గం మధ్యలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ,పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి కోరుకుంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కినేని శ్యామ్,ముచ్చా సుధాకర్,మురళీ,లక్ష్మయ్య, బానోత్ రవి,జింకల రాజు, నరసయ్య,జానకిరాములు, సర్వయ్య,రాజు,గురుప్రసాద్, నాని,హనుమంతు,జోగ గోవర్ధన్,సుధీప్ తదితరులు పాల్గొన్నారు.







## గుండాల పోలీస్ స్టేషన్ సందర్శించిన డి.ఎస్.పి.

**గుండాల. ప్రజాజ్యోతి 20:** స్థానిక గుండాల పోలీస్ స్టేషన్ను ఇల్లందు డీఎస్పీ చంద్రబాను సందర్శించారు గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను సందర్శించిన అనంతరం సిబ్బందితో మాట్లాడారు రికార్డులను పరిశీలించిన అనంతరం అయినా తగు సూచనలు సలహాలు అందించారు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు వర్షాకాలం దృశ్య జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సేవలు అందించాలని వాగులు వంకలు, పొంగిపొర్లు తున్న దుశ పరిశీలించి వారికి సహకరించాలన్నారు ఇతర శాఖలతో సమానం చేస్తూ ప్రజలకు సేవలందించాలన్నారు ఈ కార్యక్రమంలో సిఐ రవీందర్ ఎస్సై రాహుప్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలు ప్రారంభించిన పినపాక శాసనసభ సభ్యులు





**ఆళ్ళపల్లి. ఆగస్టు21. ప్రజాజ్యోతి** ఆళ్లపల్లి మండల పరిధిలోని పాతూరు,రాఘవపురం, చంద్రాపురం,కర్ణేగూడెం, సీతానగరం,ఇప్పనపల్లి పలు గ్రామాల్లో 65 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను,పాతూరు రహదారి కల్వర్టుకు 80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన హై లెవెల్ వంతెను గురువారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు.తదనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో ఇండ్లను త్వరతగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలు రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం పథకం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు బీమా, రైతు భరోసా రెండు లక్షల రుణమాఫీ వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులైన పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మహిళలకు వడ్డీ లేని రుణాలు లాంటి మహోత్తరమైన పథకాలను అమలు పరుస్తున్న ప్రభుత్వం



కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మర్కోడు టు కర్నేగూడెం బ్రిడ్జి పనులు శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు. రాఘవపురం మండల పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థుల విద్య పౌష్టికాహారం పై అడిగి తెలుసుకుని చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం గ్రామస్తులు పలు సమస్యలపై దరఖాస్తు రూపంలో ఎమ్మెల్యేకి విన్నవించుకోగా అధికారులను ఆ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఈ రామనాథం,ఏఈ వినీత్, తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో శ్రీనివాస్, ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, డాక్టర్ రేవంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, పడిగ సమ్మయ్య, సీనియర్ నాయకులు అతహర్, మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు,కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం శ్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి వెంకన్న, కాంతు,సుతారి కృష్ణ, నాగేష్,పాయం సత్యనారాయణ,జాని,కోనేటి వీరభద్రచారి,వగలబోయిన సతీష్, భరత్, రవి, రాము, పార్టీ నాయకురాలు మాజీ సర్పంచ్ గలిగే సమ్మక్క,ఉప సర్పంచ్ కుర్రకమల,సునిత, తదితరులు పాల్గొన్నారు.

# నిధులు లేక పంచాయతీలన్నీ అస్తవ్యస్తం



**ఆళ్ళపల్లి. ఆగస్టు21. ప్రజాజ్యోతి** గురువారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా ఆధ్వర్యంలో ఆళ్ళపల్లి మండల పరిషత్ అధికారి కి పంచాయతీలన్నిటికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది . తెలంగాణ రాష్ట్రంలో, గ్రామ పంచాయితీ లకు గత 18 నెలలుగా నిధులు లేకపోవడం వల్ల పారిశుద్ధ పనులు. చేయక గ్రామాల్లో వీధిలైట్లు లేక గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. వర్షాకాలం కావడంతో శానిటేషన్ లేకపోవడం తో మురికి కాలువలు దోమలు పెరిగిపోయి దోమ కాటుకు గురై అనేకమంది ప్రజలు విష జ్వరాల బారిన పడి హాస్పటల్ పాలవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఇవ్వవలసిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి గ్రామపంచాయతీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా నాయకులు గోగ్గిల వెంకటేశ్వర్లు.ఈసం సమ్మయ్య ఎట్టి రాంబాబు. మాచర్ల సత్యం. బొమ్మల శ్రీను. సుక్క రావు. తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ దమ్మపేట మండల కమిటీ సమావేశం

- హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య



**దమ్మపేట,ఆగష్టు 21,(ప్రజాజ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం పార్టీ కార్యాలయం సుందరయ్య భవనంలో మండల కమిటీ సభ్యులు పిల్లి నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ,కేంద్ర ప్రభుత్వం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోకుండా రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలు పడి పంటలు బాగా పండిస్తున్న సమయంలో రైతాంగానికి ఎరువులు,ప్రధానంగా యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. కేంద్రం ఎక్కువ ఎరువులు ఇవ్వలేదని సాకులు చెప్పకుండా రైతాంగానికి సరిపడా యూరియా ఎటువంటి కొర్రీలు పెట్టకుండా అందజేయాలని,వ్యవసాయం చేసే ప్రతి రైతుకు నిబంధనలు పెట్టకుండా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి రైతులకు అనేక ఆశలు కల్పించి భూమి సమస్యలన్నీ పరిష్కారం చేస్తాం, రైతులు అందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామని వాగ్దానం చేశారు, కాని ఇంతవరకు పాస్ బుక్ లు అందించలేదు. ఈ భూభారతి చట్టం ద్వారా భూమి కలిగిన నిరుపేదలైన రైతులందరికీ పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించి భారీ వర్షాలు వలన విష జ్వరాలు ప్రబులుతున్నాయి. గ్రామపంచాయతీలు ద్వారా చెత్తాచెదారం బాగు చేయించి విష జ్వరాలు రాకుండా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ రావు. దమ్మపేట మండల కార్యదర్శి మరియు జిల్లా కమిటీ సభ్యులు మొరంపూడి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు దొడ్డా లక్ష్మీనారాయణ, మండల కమిటీ సభ్యులు రావుల శోభన్ బాబు, కొప్పుల శ్రీనివాసరావు, మొరంపూడి కేశవరావు, ఆబోతు చెన్నకేశవులు కొలిక్కిపోగు శ్రీనివాసరావు, కారం లెనిన్, మురహరి రఘు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పాయం



**బూర్గంపహాడ్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** భద్రాచలం వద్ద గోదావరి వరద ఉధృతికి మండలంలోని లోతట్టు ప్రాంతాలు వరద ముంపునకు గురవ్వగా గురువారం సాయంత్రం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వరద ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత మండల పరిధిలోని సారపాక–రెడ్డిపాలెం రహదారి పైకి వరద చేరడంతో ఆ ప్రాంతాన్ని ఆయన స్వయంగా పరిశీలించి వరదలో నడిచారు. వరదకు నీటమునిగిన పంట పొలాలను పరిశీలించారు. మండల కేంద్రమైన బూర్గంపహాడ్ కొల్లు ప్రాంతంలో నివాసం ఉండే నిరుపేద కుటుంబం కనికరపు సత్యనారాయణ అనే రిక్షా కార్మికుడి ఇల్లు గోదారి పట్టడంతో ఎమ్మెల్యే ఆయన్ను పరామర్శించి ధైర్యం చెప్పారు. పునరావాస కేంద్రాలకు లోతట్టు ప్రాంతాల వారిని తరలించి సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గోదావరి వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలకు మెట్ట ప్రాంతంలో స్థలాలను సేకరించి ఇచ్చేలా ప్రభుత్వం, మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానన్నారు. ముంపు ప్రాంతవాసులకు ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. మునిగిపోయిన పత్తి, వరి పంట రైతులతో ఎమ్మెల్యే మాట్లాడి నష్టపోయిన పంట వివరాలను వ్యవసాయ అధికారికి ఫోన్లో వివరించి నివేదికను ప్రభుత్వానికి అందించి దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎస్సై మేడా ప్రసాద్, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

# సొసైటీ సహకార బ్యాంకులో రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా అందించాలి



**టేకులపల్లి, ఆగష్టు21, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలోని హెడ్ క్వార్టర్స్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ముఖ్య కార్యకర్తల గురువారం సమావేశం నిర్వహించారు.అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సన్న పోమ్మయ్య. బానోత్ ఉక్ల పాల్గొని,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో మండల కేంద్రాల్లో ముఖ్యంగా ఏజెన్సీ మండల కేంద్రాల్లో సహకార సొసైటీలోయూరియా కొరతతో రైతులు నిద్రహారాలు మాని సద్ది మూట చేత బట్టి యూరియా కోసంనిరీక్షణ చేస్తున్నారు.మండల కేంద్రాల్లోని సహకార సొసైటీకి రైతులు బార్లు తీరుతున్నారు .గత రెండు నెలల నుండి రైతులు తమ వ్యవసాయ పనులను మానుకొని యూరియా కోసం తిరుగుతూ యూరియా అంధక వెను తిరుగుతున్నారు. వానకాలం ప్రారంభంలోనే రైతులకు తిప్పలు తప్పడం లేదు ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యూరియా కొరత లేదని చెబుతుంటే రైతులు యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా. పొటాష్. గుళికలు అందించాలి దళారులకు అక్రమ మార్గాల్లో చేరకుండా అధికారులు చర్య తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ధ్వజం ఎత్తారు, ఇప్పటి వరకు రైతు రుణమాఫీ గాని. రైతు భరోసా గాని. కౌలు రైతులకు ఆత్మస్థైర్యం కల్పించడంలో గాని ఒక్క అడుగు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వేయలేకపోయింది .కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అప్పటికి రైతులకు ఆత్మహత్యలు కౌలు రైతులు బలవన్ మరణాలు కొనసాగుతూనే ఉన్నాయి రైతులకు, కౌలు రైతులకు భరోసా కల్పించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైంది ,ఆదివాసి గిరిజన నిరుపేదల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల లను అమలు చేయాలని రైతులు , కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు .ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోలూరి శ్రీనివాస్, ఎస్ కె. మదర్, ఐఎఫ్ టీ యు రాష్ట్ర ఉప అధ్యక్షులు, ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోత్ రామ్ సింగ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు గోగేల పాపారావు,ఖమ్మం జిల్లా నాయకులు భూక్య శివ నాయక్, అరుణోదయ రాష్ట్ర నాయకులు సుంకరి బుచ్చయ్య,దంతాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.